

శనివారం। 5। జూలై। 2025 పేజీలు 6


## హైకోర్టు న్యాయమూర్తిగా గాడి ప్రవీణ్ కుమార్

3



# కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం

4



## రోశయ్య సేవలు చిరస్మరణీయం

5





2

## ప్రవేశ పరీక్ష ప్రశాంతం



## చలో హైదరాబాద్ సభకు కాంగ్రెస్ శ్రేణులు

**రెంజల్ జులై 04(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాదులోని ఎల్బి స్టేడియం ఆవరణలో ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో రెంజల్ మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రత్యేక వాహనాల ద్వారా సభకు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత బలోపేతం చేయడానికి విచ్చేస్తున్న మల్లికార్జున ఖర్గే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి దిశ నిర్దేశం చేస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జావిదోద్దిన్, ధనుంజయ్, సురేందర్ గౌడ్, సాయిబాబాగౌడ్, కుర్మ శ్రీను, గణేష్ కార్తిక్ యాదవ్ గైని కిరణ్, కృష్ణ, సొక్కుల సాయిలు, యోగేష్ పటేల్, మోహన్, వినోద్, నర్సయ్య, హవేజ్ ఖాన్, రెంజల్ మండలం గైని సాయిలు, భోగిడి రవి, ఆసాని అనిల్, సాయ గౌడ్, హనుమండ్లు తదితరులు పాల్గొన్నారు.



## గురుకులంలో ప్రవేశ పరీక్ష ప్రశాంతం



**బోధన్ జూలై 04.(ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండల పరిధిలోగల బోధన్ తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో 6,7,8వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు నిర్వహించిన అర్హత ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రధానచార్యులు గంగాశంకర్ తెలిపారు. ఆరవ తరగతికి కొరకు 122 దరఖాస్తులు రాగా 117 మంది బాలికలు పరీక్షకు హాజరయ్యారు.5 గురు బాలికలు గైరజరయ్యారు.ఏడవ తరగతికి బాలికల నుండి 112 దరఖాస్తులు రాగా,105 మంది బాలికలు పరీక్షకు హాజరయ్యారు.07 గురు గైరాజరయ్యారు. 8వ తరగతికి 117 మంది బాలికలు దరఖాస్తు చేసుకోగా 112మంది బాలికలు పరీక్షకు హాజరయ్యారు. 5 గురు బాలికలు గైరజరైనట్లు పాఠశాల ప్రధానాచార్యులు గంగాశంకర్ తెలిపారు.పైన పేర్కొన్న తరగతుల గాను మొత్తం 351దరఖాస్తులు రాగా, 334 మంది బాలికలు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఇందులో 17 మంది బాలికలు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

## క్రియాశీల కార్యకర్తల సమావేశానికి నాయకులు



**బోధన్ జూలై 04.(ప్రజాజ్యోతి)** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తల సమావేశానికి ఎడపల్లి మండలం నుండి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు, ఎడపల్లి మండల కేంద్రంలో సమావేశమై హైదరాబాద్ కు తరలి వెళ్లారు. వీరికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ సందర్భంగా జైతాపూర్ సింగిల్ విండో అధ్యక్షుడు కరుటూరి సత్య నారాయణ చౌదరి మాట్లాడుతూ తాము ఊహించిన దానికంటే పెద్ద మొత్తంలో కార్యకర్తలు ఎడపల్లికి తరలివచ్చారని, అందర్నీ హైదరాబాద్ తీసుకెళ్లి బహిరంగ సభలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ సంజీవ్ కుమార్, సయ్యద్, వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**రెంజల్, జులై 04(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని తాడ్ బిలోలి గ్రామంలో శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ఇందిరమ్మ ఇళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు తాడ్ బిలోలి గ్రామంలో 47 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా 17 లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముచ్చటించారు. ఇందిరమ్మ ఇండ్లను పక్కాగా నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళను గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి సకాలంలో బిల్లులు అందే విధముగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మిగిలిన లబ్ధిదారులు త్వరలో నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్ బిలోలి గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**రెంజల్, జులై 04(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి లో మిగిలిన సీట్ల భర్తీ కొరకు ఏడవ తేదీన సోమవారం ఉదయం పది గంటలకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయాని పాఠశాల ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఫెరోజ్ హైదర్ మాట్లాడుతూ అడ్మిషన్స్ కొరకు వచ్చే విద్యార్థులు తమ వెంట ఐదవ తరగతికి సంబంధించిన టిసి,బోనాఫైడ్, క్యాస్ట్,ఇన్కం,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు తీసుకొని పాఠశాలకు రాగలరని పేర్కొన్నారు.



## పల్లె దవాఖాన ప్రారంభం

**బోధన్ జూలై 04.(ప్రజాజ్యోతి)** బోధన్ మండలం పెంటాఖుర్ధు గ్రామంలో శుక్రవారం పల్లె దవాఖానను ప్రారంభించారు.ఈ కార్యక్రమం చిట్టెపు రెడ్డి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ సాయి పటేల్ మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్య ప్రత్యేక అధికారి రాజ్ కుమార్ చేతుల మీదుగా పల్లె దవాఖానాను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వైద్య సదుపాయాలను చేరువ చేయడం సంతోషదాయకమన్నారు. ఇందుకు సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలను అభినందించారు. వైద్యము మరియు విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చిన రోజున రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు వీరన్న పటేల్, శ్రీనివాస్ రావ్, సుదర్శన్ పటేల్, పిఏసీఎస్ చైర్మన్ అమర్నాథ్ బాబు, మాజీ ఉపసర్పంచ్ షేక్ భురాన్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, డైరెక్టర్ జయరాం,ఇంచార్జ్ డాక్టర్ శేఖర్, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**బోధన్ జూలై 04.(ప్రజాజ్యోతి)** బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్రం కొరకు ఆయన ప్రాణాలను సైతం అర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. అల్లూరి సీతారామరాజు చేసిన సాహసాలను కొనియాడారు. బ్రిటిష్ వారిని గడగడ లాడించిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విడిసీ చైర్మన్ మేడి రవి,గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, ముజాఫర్, లింగం, గణేష్ చారి, రవి, లక్ష్మణ్, శంకర్, ఫక్రుద్దీన్, సాయిలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం



**కామారెడ్డి ప్రతినిధి (జూలై 4 )ప్రజాజ్యోతి** కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆనాడు సామాజిక స్పృహతో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని విసునూర్ దేశముఖ్ ల అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరుడై తరువాత తెలంగాణాలో జరిగిన ఇతర ప్రజాస్వామిక ఉద్యమాలన్నిటికి ఆదర్శనంగా నిలిచారాని అని పేర్కొన్నారు.కురుమ సంఘ నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో తొలి అమరుడు అని తెలియ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషించదగినది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మా సంగం జిల్లా అధ్యక్షులు మర్కంటి భూమయ్య, విద్యార్థి సంగం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, కేవైసీఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్,ప్రచార కార్యదర్శి రవి, స్వామి, గంగాధర్ ,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య ,సాప శివరములు, జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, చక్రధర్ , వసతి గృహ సంక్షేమ అధికారులు నరేష్, పవన్, రాజేశ్వర్, స్వప్న, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే
# ఎఫ్ఐఆర్ నమోదు

**కలెక్టర్ సాంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి జులై 4 (ప్రజా జ్యోతి)** కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, కలితి విత్తనాలు అమ్మకం, ఫెర్టిలైజర్స్ అధిక ధరలకు అమ్మే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఎరువులు విత్తనాల, సరఫరా, కల్తీ విత్తనాలు, మందుల అక్రమ అమ్మకం జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వానాకాలం పంట సీజన్ లో రైతులకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే జిల్లాకు 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, దాంతో పాటుగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఇప్పటికే ఉందని అన్నారు. ఇప్పటికీ జిల్లాలో 25 వేల మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలోని రైతులకు సొసైటీల ద్వారా అందించగా మరో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉందని అయినా యూరియా కొరతతో రైతులకు ఇబ్బంది పడుతున్నారనే సమాచారం రైతులను గందరగోళానికి గురి చేస్తుందని వ్యవసాయ అధికారులు మండలాల వారీగా రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉన్న యూరియాను ఉపయోగించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. యూరియా అందుబాటులో ఉన్నదని సమాచారం రైతులకు అందించాలని అన్నారు. అలాగే గత సంవత్సరం ఈ సమయంలో ఎంత యూరియా రైతులకు అందించాము. ఇప్పుడు ఎంత అందించాము ఇంకా ఎంత అవసరం ఉంటదో నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు తరచు ఫెర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసి పురుగుల మందులు మరియు విత్తనాలను అధిక ధరలకు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిర్దేశిత ధరకంటే అధిక ధరలకు విక్రయించే షాపులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లాకు నిర్దేశించిన 2500 ఎకరాలలో పామాయిల్ తోటల పెంపకానికి వేగంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారులను ఆదేశించారు. సంవత్సరం పొడవునా పంట దిగుబడి వస్తూ రైతులకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకం పై అవగాహన కల్పించి 5 ఎకరాలకు పైన భూమిని కలిగి ఉన్న రైతులను మోటివేట్ చేసి ప్రతి మండలానికి 200 ఎకరాలను టార్గెట్ గా నిర్దేశించుకుని ఆయిల్ ఫామ్ తోటల పెంపకం లక్ష్యాన్ని వేగంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఏసీపి నర్సింహారెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు.



# మర్యాదపూర్వక కలయిక

**రాజంపేట జులై 4 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన ముస్లిం సంఘం ప్రతినిధులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కాటిపల్లి వెంకటరమణరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సమాజ సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముస్లిం సంఘం సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించి, తన వారి సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి సమస్యలపై సానుకూల స్పందన తెలియజేశారు. ప్రతి వర్గ అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించాలి

**మాజీ ఎమ్మెల్యే అరుణ తార**

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 04** పిట్లం మండల కేంద్రంలో రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార అన్నారు. సెంట్రింగ్ లైట్ పనులపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో బీజేపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే అరుణతార ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అరుణ తార మాట్లాడుతూ.... పనులు ప్రారంభించకుండా కాలయాపన చేయడం వల్ల వర్షం పడితేనే షాపులు, ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలలు మురుగు నీటితో నిండి ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.పనులు వెంటనే ప్రారంభించకపోతే, ప్రజలతో కలిసి రోడ్లమీద కూర్చోవాల్సి వస్తుందని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ప్రజల సౌలభ్యం కోసం ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీబీపేటలో ఫ్రైడే డ్రై డే

బిబీపేట: మండల కేంద్రంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పాత కుండీలలో నిల్వ ఉన్న నీటిని పారపోసి వాటిని ఖాళీగా చేయడం జరిగింది. ఎందుకనగా వర్షాకాలం కారణంగా నిల్వ ఉన్న నీటిలో దోమలు స్థావరం చేసి మానవాళినీ రోగాల బారిన పడవేస్తాయని అలా కాకుండా నీటిని నిల్వగాకుండా చూడాలని అధికారులు ప్రజలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్రోదయ కుమార్, మండల ప్రభుత్వ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ బీబీపేట సెక్రటరీ రమేష్ బాబు ప్రభుత్వ వైద్యాధికారి హరిప్రసాద్ మరియు వైద్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




## తొలగింపు

బిబీపేట: బిబిపేట మండల కేంద్రంలో డైలీ మార్కెట్ ప్రక్కన ఉన్న ఇలాంటి పర్మిషన్ లేని కోక లను తొలగించిన గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ బాబు . ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ బాబు మాట్లాడుతూ ఎవరైనా గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా ఎలాంటి కట్టడాలను గాని కోకాలను గాని నిర్మించినచో వాటిని తీసివేయబడునని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ బాబు కారోబార్ సిద్ధరాములు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 04** బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రుశేగాం భూమయ్య మాట్లాడుతూ...ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి అనేక ఉద్యమాలు పోరాటాలు ఆత్మబలిదానాలు వాళ్లనే వర్గీకరణ సాధ్యమైందని ఆయన తెలిపారు.జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు భూమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశిరం జిల్లా కార్యదర్శి సురేష్ బాన్సువాడ నియోజకవర్గ కార్యదర్శి సాయిలు రాములు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు

**నాగిరెడ్డిపేట్,జులై4(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన నిర్వహిస్తున్న బూతు స్థాయి కార్యకర్తల బహిరంగ సభకు నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అని గ్రామల బూతు స్థాయి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలోమండల కేంద్రం నుండి జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదలు చేశారు. ఈ సందర్భంగ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ జై బాపు,జై భీం,జై సంవిదాన్ కార్యకమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల బూతు స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




## సొసైటీ అధ్యక్షకార్యదర్శులకు సన్మానం

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 04** పిట్లం మండలములోని చిన్న కొడప్గల్ సొసైటి అధ్యక్ష కార్యదర్శులు జార నాగిరెడ్డి, హన్మండ్లు కు పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామస్థులు శుక్రవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతూ.... దీర్ఘకాలిక రుణాల వసూళ్లలో చిన్న కొడప్గల్ సొసైటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డును పొందారు. ఉమ్మడి జిల్లాలో ప్రథమ స్థానం సాధించినందుకు గాను అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం చేశామని తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు అందుబాటులో ఉండి రైతులకు సేవలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. రుణగ్రహీతలకు అవగాహన కల్పించి సమయానికి అప్పులు చెల్లించే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులకు సకాలంలోపంటరుణాలు,ఎరువులు ,విత్తనాలు అందజేస్తున్నారని తెలిపారు. అలాగే సొసైటి అధ్వర్యంలో చిన్న కొడప్గల్,పారడ్ పల్లీ,కాటేపల్లి,అల్లాపూర్, బుర్నాపూర్,ధర్మారం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి,జొన్నలు కొనుగోలు చేసి రైతులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం సహకార వారోత్సవాల్లో భాగంగా కాటేపల్లి గోదాం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు గంగాగౌడ్ , జీపి కార్యదర్శి ప్రదీప్,డైరెక్టర్లు పెంటయ్య,సాయిలు,రైతులు శంకర్, చాంద్ పాషా రమేష్, రవీందర్, మొగులయ్ సొసైటి సిబ్బంది రమేష్,సాయిలు పాల్గొన్నారు.




## దరఖాస్తుల ఆహ్వానం

**ఎల్లారెడ్డి జూలై- 4(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్లో పిజిటి గణితశాస్త్రం బోధించేందుకు అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తోట గాంధీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి 12వ తరగతి బోధించడానికి ఎమ్మెస్సీ మ్యాథ్స్ ,బిఈడి. పూర్తయిన వారు అర్హులని అన్నారు ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే డెమో క్లాసులకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సేవలు చిరస్మరణీయం



**కామారెడ్డి ప్రతినిధి జూలై 4 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య పరిపాలన పట్ల చూపిన శ్రద్ధ, పని పట్ల నిబద్ధత, వ్యక్తిత్వానికి మారు పేరు గా నిలిచినవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించడంతో పాటు, ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనతను సాధించారు. రోశయ్య సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, తన దేశసేవ, పరిపాలనా ప్రతిభ, నిష్కళంక రాజకీయ జీవితం ద్వారా ప్రజల మన్ననలు పొందారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు నిలయంగా నిలిచారు. వారి సేవా తత్వం, ప్రజల పట్లకలిగిన కట్టుబాటు ప్రతి ప్రభుత్వాధికారికి ప్రేరణగా నిలుస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తన పదవికి రాజీనామా చేసిన అనంతరం తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా కూడా రోశయ్య విశిష్ట సేవలు అందించారు అని కొనియాడారు.



## సింగిల్ విండో చైర్మన్ కు సన్మానం

**రామారెడ్డి జూలై 4 (ప్రజా జ్యోతి)** ఉత్తమ చైర్మన్ గా ఉత్తునూర్ సింగిల్ విండో సదాశివనగర్ మండలం ఉత్తునూరు సింగిల్ విండోలో దీర్ఘ కాళికా రుణాలు వసులల్లో మెరుగైన ప్రతిభ కనబరిచినందుకు ఉమ్మడి నిజామాబాదు జిల్లాలో అవార్డు రావడంతో చైర్మన్ ను బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన ఈ సొసైటీలో దీర్ఘకాలిక రుణాలు వసూలు చేయడం సింగిల్ విండోను లాభాల బాటలోకి తెచ్చిన సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అవార్డు ఇవ్వనున్నట్లు గురువారం సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకున్న సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ,చైర్మన్ ప్రభాకర్ రావు ను శుక్రవారం సన్మానించారు. అంతేకాకుండా కార్యదర్శికి వారి సిబ్బందికి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా సింగిల్ విండోను లాభాల బాటలో నడిపిస్తూ మరింత మంది రైతులకు మేలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వజ్జే పల్లి మల్లయ్య సదాశినగర్ మండల టిఆర్ఎస్ మాజీ కార్యదర్శి నర్సారెడ్డి మూడే గమ్ మాజీ సర్పంచ్ బాలకృష్ణ విట్టల్ రావు తుక్కోజువాడి గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు ఉత్తనూర్ వినోద్ రాజేందర్ పండరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

**రామారెడ్డి, జూలై 4 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా తాడువాయి మండలం కరట్లపల్లి గ్రామానికి చెందిన రైతు సంజీవరెడ్డి తండ్రి గురువారం మృతి చెందిన విషయం తెలుసుకొని శుక్రవారం ఆ కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. సంజీవరెడ్డిని ఓదార్చి ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు తెలిపారు. వీరివెంట గాంధారి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు, రాష్ట్ర ఉద్యోగ సంఘం కార్యదర్శి సుధాకర్ రావు, ఓదార్చారు. మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట నర్సారెడ్డి తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే పద్మాజివాడి గ్రామానికి చెందిన తెనుగు బాలయ్య అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి రావడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. బాలయ్యకు ఆసుపత్రిలో ఖర్చయిన బిల్లులను అప్పగించాలని నిజాంబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత ద్వారా డబ్బులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్ల మల్లయ్య నరసాపురం లింగం లింగంపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

## సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 04.** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న మల్లికార్జున ఖర్కే ఏఐసీసీ అధ్యక్షుడు కి స్వాగతం పలుకుతూ బాన్సువాడ నియోజకవర్గ కేంద్రం నుండి ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న సభను విజయవంతం చేసేందుకు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు నాలుగు మండలాల అధ్యక్షులు భారీ ఎత్తున కార్లతో కాంగ్రెస్ కార్యకర్తలు సభకు బయలుదేరారు.





# ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



**నాగిరెడ్డిపేట్,జులై4(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థిని మోటూరి కీర్తి శ్రీ ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి గాను మోడల్ స్కూల్ లో పదవ తరగతి పరీక్షలో 600 మార్కులకు గాను 543 మార్కులు సాధించిందని తెలిపారు.శుక్రవారం వెలువడిన ట్రిపుల్ ఐటి ఫలితాల్లో ఈ విద్యార్థిని ఈ ఘనత సాధించారు.గోపాల్ పెట కు చెందిన మోటూరి కళాదర్ కూతురు కీర్తి శ్రీ ట్రిపుల్ ఐటి లో సీటు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేసారు.

# ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థులు

**ఎల్లారెడ్డి జూలై -4(ప్రజా జ్యోతి )** బాసర ట్రిపుల్ ఐటీకి తెలంగాణ మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎంపికయినట్టు శుక్రవారం ఎల్లారెడ్డి మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ తోట గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ కు చెందిన ఐదుగురు విద్యార్థినీలు పింకీ భాయి, మానస, పావని ,అక్షర, అంజలీలు ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ తోట గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేస్తున్నారు.











# విద్యాహక్కు చట్టం అమలు తప్పనిసరి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 04.** బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడం లేదని ప్రతి పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేసే బాధ్యత సంబంధిత విద్యాశాఖ అధికారులపై ఉంటుందని బాన్సువాడ ఎం ఈఓ నాగేశ్వరరావు చెప్పడం జరిగింది.శుక్రవారం బాన్సువాడ పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థలలో తప్పనిసరిగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు 25% ఉచిత విద్యను అందించాలని విద్యా కు చట్టంలో ఉందని కానీ ఏ పాఠశాల యజమానులు కూడా ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని. ప్రవేట్ పాఠశాల యజమానులు విద్యా పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని . కొన్ని ప్రైవేటు పాఠశాలలో కనీస వసతులు లేవని. క్వాలిఫైడ్ లేని టీచర్లతో విద్యాబోధన ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని. పాఠ్యపుస్తకాల పేరుతో విపరీతమైన డబ్బులు వసూలు దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని.కోరుతూ బిజెపి నాయకులు మండల విద్యాధికారిని కోరడం జరిగింది.లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి బిజెపి జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తృప్తి ప్రసాద్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు తదితరు పాల్గొన్నారు.



# సభకు కాంగ్రెస్ నాయకులు

రామారెడ్డి జూలై 4 (ప్రజా జ్యోతి) హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడు కి స్వాగతం పలుకుతూ రామారెడ్డి మండల కేంద్రం నుండి ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న సభను విజయవంతం చేసేందుకు రామారెడ్డి మండల అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మా గౌడ్,ఏంసి డైరెక్టర్ రావుఫ్, యూత్ అధ్యక్షుడు పిప్పరి గణేష్, మండల కోఆర్డినేటర్ రంగు రవీందర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్, లక్కాకుల శేఖర్,నామాల శ్రీను, పిప్పరి లింబాద్రి, అటికల కిషన్ యాదవ్,ఎండి.అందాంన్, కార్యకర్తలు సభకు బయలుదేరారు.